పాదరక్షల తయారీలో శిక్షణ పొందుతారా?

అడుగడుగునా సౌకర్యం..దాంతోపాటు ఫ్యాషనబుల్‌గా అందిస్తాయి పాద రక్షలు. నచ్చిన రంగుల్లో.. మెచ్చిన ఆకారంలో రూపొందించి.. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షిస్తూ.. మన్నికతో సేవలందిస్తాయి. వీటి తయారీలో నిపుణుల పాత్రే కీలకం. ఈ పరిశ్రమలో ఎన్నో అవకాశాలున్నాయి. ఫుట్‌వేర్ కోర్సులు పూర్తిచేసుకున్నవారు వీటిని సొంతం చేసుకోవచ్చు. ఇందుకోసమే జాతీయ ప్రాధాన్య సంస్థ ఎఫ్‌డీడీఐ నెలకొల్పారు. ఇక్కడ యూజీ, పీజీల్లో కోర్సులు లభిస్తున్నాయి. వాటిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు!

ఫుట్‌వేర్, ఫ్యాషన్, రిటైల్, లెదర్ యాక్సెసరీ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో అర్హులకు శిక్షణ ఇచ్చి, నాణ్యమైన మానవ వనరులను పరిశ్రమలకు అందించి, వాటి నుంచి మన్నికైన వస్తువులు రూపొందించి, ప్రపంచ మార్కెట్‌లో భారత్ వాటా పెరిగేలా చేయడానికి.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) 1986లో నెలకొల్పారు. 2017లో ఇది జాతీయ ప్రాధాన్య సంస్థగా గుర్తింపు పొందింది. దీనికి దేశవ్యాప్తంగా 12 కేంద్రాలు ఉన్నాయి. వీటిని హైదరాబాద్, నోయిడా, రోహ్‌తక్, కోల్‌కతా, పుర్సత్‌గంజ్, చెన్నై, జోధ్‌పూర్, చిండ్వారా, పట్నా, చండీగఢ్, గుణ, అంక్లేశ్వర్‌ల్లో ఏర్పాటుచేశారు. వీటిలో పాదరక్షలు, లెదర్ ఉత్పత్తుల తయారీ, వాటి విక్రయాలకు సంబంధించి బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలను అందిస్తున్నారు. యూజీ, పీజీల్లో అన్ని సంస్థల్లోనూ 2360 సీట్లు ఉన్నాయి. ఆల్ ఇండియా స్కిల్ టెస్టు (ఏఐఎస్‌టీ)లో చూపిన ప్రతిభతో ప్రవేశం లభిస్తుంది.

- పాద రక్షలు, తోలు ఉపకరణాలు, జీవన శైలి ఉత్పత్తులకు సంబంధించి ఉన్నత విద్య అందిస్తోన్న ప్రపంచ స్థాయి మేటి మూడు సంస్థలు/ విశ్వవిద్యాలయాల్లో ఎఫ్‌డీడీఐ ఒకటిగా గుర్తింపు పొందింది.
- ప్రపంచ పాద రక్షల తయారీ కేంద్రంగా దేశాన్ని రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. భారత్‌లో తోలు, తోళ్ల ఉత్పత్తుల పరిశ్రమ 2030 నాటికి సుమారు రూ.3.92 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. మేక్ ఇన్ ఇండియా నినాదం వీటి తయారీలో బాగా కలిసొస్తోంది. అలాగే ఫుట్‌వేర్ రిటైల్ విభాగంలో 2030 నాటికి కొత్తగా 2.5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.
- ప్రపంచ ఫుట్‌వేర్ ఉత్పత్తుల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. తోలు దుస్తుల ఉత్పత్తుల్లో ద్వితీయ స్థానం మనదే. తోలు వస్తువుల ఎగుమతుల్లో ఐదో స్థానంలో ఉన్నాం. దేశ జీడీపీలో ఫుట్‌వేర్ పరిశ్రమ వాటా రెండు శాతం. సుమారు 44 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. గత కొన్నేళ్ల నుంచి ఫుట్‌వేర్, అపారెల్ పరిశ్రమ బాగా వృద్ధి చెందుతోంది.

ఫుట్‌వేర్ డిజైన్‌లో ఎఫ్‌డీడీఐ దేశంలోనే మేటి సంస్థ. ఈ సంస్థ ఫ్యాషన్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, ఎంబీఏ కోర్సులనూ అందిస్తోంది. ఎఫ్‌డీడీఐ సంస్థల్లో కోర్సులు పూర్తిచేసుకున్నవారికి విస్తృతంగా కెరియర్ అవకాశాలు అందుతున్నాయి. ఫుట్‌వేర్ పరిశ్రమపై ఆసక్తి ఉన్నవారు ఈ సంస్థల్లో చేరి మేటి భవిష్యత్తుకు బాట వేసుకోవచ్చు

– డాక్టర్ నరసింహుగారి టీఎల్ రెడ్డి, ఐఏఎస్,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎఫ్‌డీడీఐ, హైదరాబాద్.

పోటీ పరిమితమే

పాత ప్రశ్నపత్రాలు గమనించి, సన్నద్ధమైతే రాత పరీక్షను సులువుగానే ఎదుర్కోవచ్చు. వెబ్‌సైట్‌లో మాదిరి ప్రశ్నలనూ ఉంచారు. వాటిని పరిశీలిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నలు వస్తాయో, వేటిని చదవాలో అర్థం చేసుకోవచ్చు. ప్రశ్నలు మరీ అంత కఠినంగా ఉండవు. పోటీ పరిమితమే. అందువల్ల ఈ కోర్సులపై ఆసక్తి ఉన్నవారు కొద్దిగా శ్రమిస్తే చాలు సీటు పొందడం తేలికే. తొలుత ఏర్పాటైన నోయిడా క్యాంపస్‌కు అభ్యర్థులు మొదటి ప్రాధాన్యమిస్తున్నారు. అక్కడ సీటు పొందడానికి ఎక్కువ మార్కులు సాధించాలి.

ఆఫ్‌లైన్ పరీక్ష

యూజీ, పీజీ పరీక్షలను ఆఫ్‌లైన్‌లోనే విడిగా నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

యూజీ: 200 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. 4 సెక్షన్ల నుంచి మొత్తం 150 ప్రశ్నలు వస్తాయి. సెక్షన్ ఏ ఎనలిటికల్ ఎబిలిటీలో 25 ప్రశ్నలకు 25 మార్కులు. సెక్షన్ బీలో బిజినెస్ ఆప్టిట్యూడ్ టెస్టు 25, డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్టు 25 ప్రశ్నలు వస్తాయి. ఈ విభాగంలో ఒక్కో ప్రశ్నకు 2 మార్కులు. సెక్షన్ సీ జనరల్ అవేర్‌నెస్ 35 ప్రశ్నలకు 35 మార్కులు. సెక్షన్ డీ కాంప్రహెన్షన్ 25, గ్రామర్, యూసేజ్ మొదలైనవాటి నుంచి 15 ప్రశ్నలు వస్తాయి. వీటికి 40 మార్కులు.

పీజీ: ఈ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలో 4 సెక్షన్ల నుంచి 175 ప్రశ్నలు వస్తాయి. వీటికి 200 మార్కులు. ఎనలిటికల్ ఎబిలిటీలో 25 ప్రశ్నలకు 50 మార్కులు. ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ అండ్ గ్రామర్ 50 ప్రశ్నలకు 50 మార్కులు. జనరల్ నాలెడ్జ్ అండ్ కరంట్ అఫైర్స్ 50 ప్రశ్నలు 50 మార్కులు. మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్టు, డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్టు 50 ప్రశ్నలు 50 మార్కులకు ఉంటాయి.

ఉపాధి అవకాశాలు

▲ ఎఫ్‌డీడీఐ సంస్థల్లో డిజైన్ కోర్సులు పూర్తిచేసినవారికి ఎక్కువగా పాదరక్షలు, దుస్తులు, లెదర్ ఉత్పత్తులు తయారు చేసే సంస్థల్లో ఉద్యోగాలు దక్కుతున్నాయి. బీబీఏ, ఎంబీఏతో.. ఏరియా మేనేజర్, ఫ్లోర్ మేనేజర్, స్టోర్ మేనేజర్, మేనేజ్‌మెంట్ ట్రెయినీ మొదలైన హోదాలతో పాదరక్షలు, తోలు ఉపకరణాలు విక్రయించే సంస్థలు, రిటైల్ చెయిన్లలో ఉద్యోగాలు ఉంటాయి. ఎక్కువ అవకాశాలు కార్పొరేట్ రిటైల్ దుకాణాల్లో లభిస్తాయి. ఫుట్‌వేర్ డిజైన్ కోర్సులు పూర్తిచేసుకున్నవారికి.. పాదరక్షల తయారీ విభాగంలోని ఉద్యోగాలతోపాటు పాదరక్షలు విక్రయించే కొలువులూ దక్కుతాయి.

▲ అడిడాస్, యాక్షన్, బాటా, ప్యూమా, గ్లోబస్, ఖాదిమ్స్, లైఫ్‌స్టైల్, ల్యాండ్ మార్క్, మ్యాక్స్, రీబక్, లిబర్టీ, రిలయన్స్ రిటైల్, వెస్ట్‌సైడ్, ఉడ్‌ల్యాండ్, వీకేసీ, షాపర్స్ స్టాప్, ప్యాంటలూన్స్.. మొదలైన సంస్థలు క్యాంపస్ నియామకాల ద్వారా ఎఫ్‌డీడీఐ విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నాయి.

▲ ఫ్యాషన్ డిజైన్ కోర్సులు చదివిన వారు.. ఫ్యాషన్ డిజైనర్లు, యాక్సెసరీ డిజైనర్లు, టెక్స్‌టైల్ డిజైనర్లు, ఫ్యాషన్ ఇలస్ట్రేటర్స్, స్పోర్ట్స్‌వేర్ డిజైనర్లు, డిజిటల్ ఫ్యాషన్ డిజైనర్లు, ఫ్యాషన్ మర్చెండైజర్లు, బయ్యర్లు, ఫ్యాషన్ స్టైలిస్ట్స్, ఫ్యాషన్ కన్సల్టెంట్లు, ఎడ్యుకేటర్లు, ఫ్యాషన్ ఇంటస్ట్రీ ప్రొఫెషనల్స్, బ్రాండు మేనేజర్లు, కమ్యూనికేషన్ స్పెషలిస్టులు, ఆంత్రప్రెన్యూర్, ఫ్యాషన్ జర్నలిస్టు, ఫ్యాషన్ క్వాలిటీ ఎగ్జిక్యూటివ్, గ్రాఫిక్ డిజైనర్, ఫ్రీలాన్స్ డిజైనర్, ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్, పర్సనల్ స్టైలిస్ట్, ఫ్యాషన్ కోఆర్డినేటర్.. తదితర హోదాలతో రాణించవచ్చు. వీరికి దుస్తుల తయారీ సంస్థల్లోనూ అవకాశాలుంటాయి.

ఏం నేర్పుతారంటే...

కోర్సులో భాగంగా వివిధ పదార్థాలు, ఉత్పత్తులు ఉపయోగించి పాదరక్షలు, తోలు ఉత్పత్తులు, జీవన శైలి ఉపకరణాలు ఎలా తయారు చేయాలో నేర్పిస్తారు. యంత్రాల సాయంతో వాటిని డిజైన్ చేయిస్తారు. వినియోగదారుల అవసరాలపై అవగాహన కల్పించి, అందుకు అనుగుణంగా ఉత్పత్తులు సృష్టించడంపై దృష్టి సారిస్తారు. వీటితోపాటు రిటైల్ మేనేజ్‌మెంట్, వినియోగదారుల స్వభావం/ఆలోచన తీరు, రిటైల్ కమ్యూనికేషన్, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్, రిటైల్ ఆపరేషన్, మార్కెటింగ్, బ్రాండ్ మేనేజ్‌మెంట్, సేల్స్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ...తదితర అంశాల్లో అవగాహన కల్పిస్తారు.

కోర్సులు.. సీట్లు

యూజీ

- **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్:** ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్-760, లెదర్ గూడ్స్ అండ్ యాక్సెసరీస్ డిజైన్-180, ఫ్యాషన్ డిజైన్-700 సీట్లు ఉన్నాయి. ఈ కోర్సులను నాలుగేళ్ల వ్యవధితో అందిస్తున్నారు.
- **బీబీఏ:** రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చెండైజ్-240 సీట్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి నాలుగేళ్లు.

అర్హత: బ్యాచిలర్ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్ ఉత్తీర్ణులు, చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

పీజీ

- **మాస్టర్ ఆఫ్ డిజైన్:** ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్ 120, ఫ్యాషన్ డిజైన్ 60 సీట్లు ఉన్నాయి. రెండేళ్ల వ్యవధితో వీటిని అందిస్తున్నారు.
- **ఎంబీఏ (రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్చెండైజ్):** 300 సీట్లు ఉన్నాయి. కోర్సు వ్యవధి రెండేళ్లు.

అర్హత: ఫుట్‌వేర్ / లెదర్ గూడ్స్ అండ్ యాక్సెసరీస్ డిజైన్ / డిజైన్ / ఇంజినీరింగ్ / ప్రొడక్షన్/ టెక్నాలజీ/ సాధారణ బ్యాచిలర్ డిగ్రీ కోర్సులు పూర్తిచేసుకున్నవారు, ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 20. ఫైనల్‌తో ఏప్రిల్ 30, 2024
దరఖాస్తు ధర: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.300. మిగిలిన అందరికీ రూ.600. **పరీక్ష తేదీ:** మే 12
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విశాఖపట్నం.
వెబ్‌సైట్: https://fddiindia.com/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

పౌర సరఫరాల కార్పొరేషన్‌లో..

అనకాపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్, జిల్లా కార్యాలయం- కాంట్రాక్ట్/ అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అనకాపల్లి జిల్లాలో కింది సిబ్బంది నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- అకౌంటెంట్ గ్రేడ్-III: 02
- డేటా ఎంట్రీ ఆపరేటర్: 02
- టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-III: 03

మొత్తం ఖాళీల సంఖ్య: 07. **అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ. **వయసు:** 35 సంవత్సరాలు మించకూడదు.
వేతనం: నెలకు అకౌంటెంట్‌కు రూ.27,000. డీఈవోకు రూ.18,500. టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.22,000.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20-12-2023.
వెబ్‌సైట్: https://anakapalli.ap.gov.in/

వాక్ ఇన్స్

మదనపల్లెలో సీనియర్ రెసిడెంట్‌లు

అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని ప్రభుత్వ వైద్యకళాశాల- కింది స్పెషాలిటీలలో వాక్-ఇన్ ఇంటర్వ్యూ ద్వారా 54 సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
స్పెషాలిటీలు: అనాటమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, ఫార్మకాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ తదితరాలు.
అర్హత: సంబంధిత విభాగంలో మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ డీఎం/ ఎంసీహెచ్/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ.
వయసు: 44 ఏళ్లు మించకూడదు. **వేతనం:** నెలకు రూ.70,000.
వాక్-ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 15-12-2023.
స్థలం: ప్రభుత్వ వైద్య కళాశాల, మదనపల్లె, అన్నమయ్య (జిల్లా).
వెబ్‌సైట్: https://annamayya.ap.gov.in/

కడపలో సీనియర్ రెసిడెంట్ స్పెషలిస్ట్‌లు

వైఎస్సార్ జిల్లా కడపలోని ప్రభుత్వ వైద్య కళాశాల- కింది స్పెషాలిటీల్లో వాక్-ఇన్ ఇంటర్వ్యూ ద్వారా 56 సీనియర్ రెసిడెంట్ స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
స్పెషాలిటీ: జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, అనస్థీషియా, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలజీ, ఈఎన్‌టీ, పల్మనాలజీ, సైకియాట్రీ, రేడియాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ తదితరాలు.
అర్హత: సంబంధిత విభాగంలో మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ డీఎం/ ఎంసీహెచ్/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ.
వయసు: 44 ఏళ్లు మించకూడదు. **వేతనం:** నెలకు రూ.70,000.
వాక్-ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 15-12-2023.
స్థలం: కౌన్సిల్ హాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, కడప, వైఎస్సార్ జిల్లా. **వెబ్‌సైట్:** https://kadapa.ap.gov.in/

బాపట్ల పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్లో..

బాపట్లలోని పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్- ఒప్పంద ప్రాతిపదికన 6 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- యంగ్ ప్రొఫెషనల్-I: 04
- సీనియర్ రిసెర్చ్ ఫెలో: 01
- స్కిల్ లేబర్: 01

అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీ. **ఎంపిక:** వ్యక్తిగత ఇంటర్వ్యూ ఆధారంగా.
ఇంటర్వ్యూ తేదీ: 20-12-2023. **ప్రదేశం:** పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్, అగ్రికల్చర్ కాలేజీ క్యాంపస్, బాపట్ల.
వెబ్‌సైట్: https://angrau.ac.in/ANGRU/Recruitment_Notification_2021.aspx

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఈవెంట్ మేనేజ్‌మెంట్

సంస్థ: లైవ్ టికెట్స్ **స్టైపెండ్:** నెలకు రూ.5,000 **దరఖాస్తు గడువు:** 22, డిసెంబరు **అర్హతలు:** బిజినెస్ రిసెర్చ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, మార్కెట్ అనాలిసిస్, ఎంఎస్-ఎక్సెల్, స్టాటిస్టిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4a2eb0

కంటెంట్ రైటింగ్
(బ్లాగ్స్/సోషల్ మీడియా)

సంస్థ: కుటిల్ **స్టైపెండ్:** నెలకు రూ.6,000 **దరఖాస్తు గడువు:** 22, డిసెంబరు **అర్హతలు:** కేన్వా, కంటెంట్ మార్కెటింగ్, కాపీ రైటింగ్, ఎంఎస్-వర్డ్, సోషల్ మీడియా మార్కెటింగ్
☛ internshala.com/i/dba274

ఇన్‌స్ట్రక్షనల్ డిజైన్

సంస్థ: ఫ్లైక్‌జైజ్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000 **దరఖాస్తు గడువు:** 21, డిసెంబరు **అర్హతలు:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ రాయడం, మలయాళం మాట్లాడటం, సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్, టైమ్ మేనేజ్‌మెంట్
☛ internshala.com/i/9b7c5f

కంటెంట్ డిజైన్

సంస్థ: ఐపీఏ ఇన్‌స్టిట్యూట్ **స్టైపెండ్:** నెలకు రూ.2,000 **దరఖాస్తు గడువు:** 22, డిసెంబరు **అర్హతలు:** అడోబ్ క్రియేటివ్ సూట్ ☛ internshala.com/i/c3a167

నెక్ట్స్ ఎడ్జ్ ల్యాబ్స్

1. యూఐ/యూఎక్స్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.5,000 **దరఖాస్తు గడువు:** 22, డిసెంబరు **అర్హతలు:** అడోబ్ ఇలస్ట్రేటర్, ఎక్స్‌డి, ఫిగ్మా, స్కెచ్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్, యూజర్ ఇంటర్‌ఫేజ్ డెవలప్‌మెంట్, వైర్‌ఫ్రేమింగ్
☛ internshala.com/i/cffe04

2. ఫ్లట్టర్ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.5,000 **దరఖాస్తు గడువు:** 22, డిసెంబరు **అర్హతలు:** క్లౌడ్ ఫైర్‌స్టోన్, డార్ట్, ఫైర్ బేస్, ఫ్లట్టర్, మాంగోడీబీ, నోడ్.జేఎస్, రెస్ట్ ఏపీఐ
☛ internshala.com/i/ba8f41

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: కన్‌స్ట్రక్టివ్ సొల్యూషన్స్ **స్టైపెండ్:** నెలకు రూ.6,000 **దరఖాస్తు గడువు:** 21, డిసెంబరు **అర్హతలు:** అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కేన్వా, ఫిగ్మా, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/5740b0

మోషన్ గ్రాఫిక్స్

సంస్థ: బ్రేక్ ద కోడ్ **స్టైపెండ్:** నెలకు రూ.8,000 **దరఖాస్తు గడువు:** 21, డిసెంబరు **అర్హతలు:** అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫ్లష్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, యానిమేషన్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్
☛ internshala.com/i/633604

సెయిల్‌లో టెక్నికల్ పోస్టులు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్).. 92 మేనేజ్‌మెంట్ ట్రెయినీ (టెక్నికల్) పోస్టుల భర్తీకి స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోంది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థుల ఎంపిక ఆన్‌లైన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్/ ఇంటర్వ్యూల ఆధారంగా ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులను దేశవ్యాప్తంగా ఉన్న సెయిల్ స్టీల్ ప్లాంట్లు, యూనిట్లు, గనుల్లో నియమిస్తారు.

మెకిల్, సివిల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మెటలర్జికల్, మైనింగ్ ఇంజినీరింగ్ విభాగాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి. మొత్తం 92 ఉద్యోగాల్లో.. ఎస్సీలకు 30, ఎస్టీలకు 25, ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు 37 కేటాయించారు.

సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ డిగ్రీ 65 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తుకు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో పాసవ్వాలి. 31.12.2023 నాటికి ఎస్సీ/ఎస్టీ అభ్యర్థుల వయసు 33 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థుల వయసు 31 ఏళ్లు మించకూడదు. దరఖాస్తు ఫీజు ఓబీసీ అభ్యర్థులకు రూ.700. ఎస్టీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.200.

ఎంపిక

అభ్యర్థులను ఆన్‌లైన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్/ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపికచేస్తారు. ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) జనవరి 2024లో జరిగే అవకాశం ఉంది.

- ఆన్‌లైన్ పరీక్షలో 2 పార్ట్‌లకు 200 మార్కులు ఉంటాయి. పార్ట్-1లోని డొమైన్ నాలెడ్జ్ టెస్ట్‌కు 100 మార్కులు. వ్యవధి 40 నిమిషాలు. పార్ట్-2లోని ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు 100 మార్కులు. వ్యవధి 80 నిమిషాలు. దీంట్లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్.. అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కూ 25 మార్కులు. అభ్యర్థి రెండు పార్టుల్లోనూ అర్హత సాధించాలి.

సన్నద్ధత ఇలా

పార్ట్-1లో సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. ఇంజినీరింగ్‌లో చదివిన సబ్జెక్టుల్లో ముఖ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలి.

- పార్ట్-2లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్‌కు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు. బ్యాంక్, ఎస్ఎస్‌సీ, రైల్వే పరీక్షల పాత ప్రశ్నపత్రాలను సాధన చేయొచ్చు.
- ఈ సబ్జెక్టుల్లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే మాక్ టెస్టులూ రాయాలి.
- ముఖ్యంగా నిర్ణీత సమయంలోగా ప్రశ్నలన్నింటికీ సమాధానాలు గుర్తించేలా సాధన చేయాలి.
- నెగిటివ్ మార్కులు లేవు కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించాలి. తర్వాత ఆలోచించి మిగతా వాటికీ జవాబులు రాయొచ్చు.

ట్రెయినింగ్, ప్రొబేషన్

ఎంపికైన అభ్యర్థులకు ఏడాది శిక్షణ.. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినవారికి ఏడాది ప్రొబేషన్ ఉంటుంది.

- మేనేజ్‌మెంట్ ట్రెయినీ (టెక్నికల్)కి ప్రారంభిక వేతనం రూ.50,000. దీనికి అదనంగా డీఏ, పీఎఫ్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, హౌసింగ్/ హెచ్‌ఆర్ఏ, ఉద్యోగికీ, కుటుంబ సభ్యులకూ ఉచిత వైద్యం లాంటి సౌకర్యాలు ఉంటాయి.
- ఏడాది శిక్షణను పూర్తిచేసుకున్న అభ్యర్థులకు అసిస్టెంట్ మేనేజర్-ఇ1 గ్రేడ్ హోదా ఇస్తారు. వేతన శ్రేణి రూ.60,000-1,80,000 ఉంటుంది.
- ఎంపికైన అభ్యర్థులను సంస్థకు చెందిన ప్లాంట్/యూనిట్/మైన్స్‌లో ఎక్కడైనా నియమించవచ్చు. నాలుగేళ్ల వరకూ ఎలాంటి బదిలీలకూ అనుమతించరు. డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులను రెండేళ్ల తర్వాత అనుమతిస్తారు.
- తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నాలలో పరీక్ష కేంద్రాలు ఉంటాయి. దరఖాస్తు సమయంలోనే పరీక్ష కేంద్రాన్ని ఎంపిక చేసుకోవాలి. అడ్మిట్‌కార్డ్ ద్వారా పరీక్ష కేంద్రం వివరాలను తెలియజేస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: 31.12.2023
ఆన్‌లైన్ పరీక్ష తేదీ: జనవరి, 2024
వెబ్‌సైట్: sail.co.in

డీఎస్‌సీలో నాకు అర్హత ఉంటుందా?

బీఈడీ (రెగ్యులర్) మ్యాథ్స్/ఇంగ్లిష్ మెథడాలజీ చదివాను. ఎంఏ ఇంగ్లిష్ (డిస్టెన్స్) ఒకే అకడమిక్ ఇయర్‌లో చేశాను. ఏపీ డీఎస్సీ ఎస్‌ఏ ఇంగ్లిష్ పరీక్ష రాయడానికి అర్హత ఉంటుందా?
– శ్రావ్య యాదవ్

■ మీరు బీఈడీ, ఎంఏ (ఇంగ్లిష్) డిగ్రీలను ఏ విద్యా సంవత్సరంలో పూర్తిచేశారో చెప్పలేదు. యూజీసీ నిబంధనల ప్రకారం 2022 నుంచి మాత్రమే ఏక కాలంలో చేసిన రెండు డిగ్రీలు చెల్లుబాటవుతాయి. ఆ నిబంధనల ప్రకారం- రెండు డిగ్రీ కోర్సులు, రెండు పీజీ కోర్సులు మాత్రమే ఏక కాలంలో చదివే అవకాశం ఉంది. కానీ, బీఈడీ అనేది నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) గుర్తించిన వృత్తివిద్యా కోర్సు. ప్రస్తుతానికి, ఎన్‌సీటీఈ బీఈడీతో పాటు మరో డిగ్రీని ఒకే సమయంలో చదవడానికి అనుమతి ఇవ్వలేదు. మీరు కచ్చితంగా ఈ రెండు డిగ్రీలనూ 2022కి ముందే ఏక కాలంలో చేసి ఉంటారు కాబట్టి ఒక డిగ్రీని మాత్రమే వాడుకోవాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం మీరు డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిష్) ఉద్యోగానికి అర్హులు కారు. మరోసారి రెగ్యులర్/ దూరవిద్య ద్వారా పీజీ చేసి ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్ అవ్వాలన్న మీ కోరికను నెరవేర్చుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్